# జనవరి, 2017 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- ఆయిల్ పాం లో  2,4-డి, 2,4,5-టి వంటి కలుపు మందులను వాడరాదు. ఇవి పామాయిల్ పై దుష్ప్రభావం చూపుతాయి. ఆయిల్ పాం లో కాపర్ ధాతువు , మైల తుత్తముతో తయారు చేసిన మందులను వాడకూడదు. ఇవి పామాయిల్ పై దుష్ప్రభావం చూపుతాయి.

- ఆయిల్ పామ్ లో సంచి పురుగులు ఆకుల క్రింద వేలాడుతూ ఉంటాయి ఈ పురుగులు ఆకులను తినేస్తాయి. వీటి నివారణకు పురుగు సోకిన ఆకులను మరియు ఎండు ఆకులను కోసి తగులబెట్టాలి మరియు 10 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ మందును 10 మిల్లీలీటర్ల నీటితో కలిపి వేరు ద్వారా ఎక్కించాలి.

- ఆయిల్ పాం మొక్కలలో ఆకు తినే గొంగళి పురుగు ఎక్కువగా కింది వైపు ఆకులను నష్టపరుస్తుంది. దీనిని నివారించటానికి మోనోక్రోటోఫాస్ 10 మిలీ ను  10మిలీ నీటిలో కలిపి వేరు ద్వారా ఎక్కించాలి . 2 మిలీ మలాథియన్ / క్వినాల్ ఫాస్ ని ఒక  లీటరు నీటిలో కలిపి చెట్టు మొదలు చుట్టూ పాదులో పిచికారి చేయాలి.

- మొదటి సంవత్సరం ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 49 కేజీల యూరియా, 71 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 38 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 7 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- రెండవ సంవత్సరం ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 99 కేజీల యూరియా, 142 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 76 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 14 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- మూడు సంవత్సరాలు ఆ పై వయసున్న ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 148 కేజీల యూరియా, 213 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 114 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 28 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.